వరికుప్పలు దగ్ధం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని ధర్మవరం గ్రామంలో పొలంలో వరి కుప్పలు శనివారం దగ్ధమయ్యాయి. కొత్తపల్లి సూర్యనారాయణ, రామారావులకు చెందిన వరి కుప్పలు అగ్నిప్రమాదంలో కాలి బూడిదయ్యాయి. సుమారు లక్ష రూపాయలకు నష్టం ఉంటుందని అంచనా. చేతికందొంచిన పంట అగ్నికి ఆహుతికావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన పంట పూర్తిగా కాలిపోవడంతో బాధితులు దిగులు చెందుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు విస్తరించకుండా అదుపులోనికి తీసుకువచ్చారు.

నిస్వార్థ సేవలే అభివృద్ధికి సోపానాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా జిల్లా తూర్పు కాపు ఉద్యోగ సంక్షేమ సంఘం చొరవ తీసుకోవాలని శనివారం శ్రీకాకుళంలో జరిగిన జిల్లా తూర్పు కాపు సామాజిక వర్గం ఉద్యోగుల సమావేశంలో వక్తలు కోరారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాబ్ మేళా పేరుతో అనేక రకాల ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని.. యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురంగి మోహనరావు పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక శాతం జనాభా కలిగిన తూర్పు కాపు సామాజిక వర్గం అన్ని రంగాల్లో వెనుకబడి వుందని.. దీన్ని దృష్టిలో పెట్టుకొని యువత విద్యారంగం పట్ల దృష్టి పెట్టాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో కాపు ఉద్యోగ సంక్షేమ సంఘం బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.. నూతన సంవత్సరం క్యాలెండర్ రూపొందించుటకు.. తీర్మానం చేశారు. వచ్చే ఏడాది పెద్ద ఎత్తున సభ్యులను చేర్పించుటకు ఇప్పటినుండే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని.. అన్ని ప్రభుత్వశాఖల్లో తూర్పుకాపు సామాజిక వర్గం వారు ఉన్నారని వీరిని సభ్యులుగా చేర్పించే బాధ్యత ఉద్యోగ సంక్షేమ సంఘం ప్రతినిధులపై ఉందని అన్నారు... ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా తూర్పుకాపు అధ్యయన వేదిక అధ్యక్షులు శాసపు జోగి నాయుడు మాట్లాడుతూ... తూర్పు కాపు సామాజిక వర్గం అంతా కలిసి కట్టుగా ఉండాలని.. ఆనాడే హక్కుల సాధన సాధ్యపడుతుందని అన్నారు... ఉద్యోగ సంఘాల చొరవతో శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సామాజిక భవన్ నిర్మాణం కాబోతుందని.. ఇది చిరకాలవాంఛగా మిగులుతుందని.. దీని సాధనకు కృషి చేస్తున్న తూర్పుకాపు జాతి పెద్దలకు.. ఉద్యోగ సంక్షేమ సంఘం ప్రతినిధులకు అభినందించారు.. శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభా పాటవాలు చూపే ముగ్గురు తూర్పుకాపు ఉద్యోగులను సత్కరించారు. సత్కారం అందుకున్న వారిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సంఘం నేత.. కరణము చిన్న వెంకట రమణ, మక్కా శ్రీనివాసరావు, దాసరి రామచంద్రరావు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు ఉద్యోగ సంఘం ప్రతినిధులు డాక్టర్ ఎం.రామజోగినాయుడు, వడాల తమ్మునాయుడు, అంకడాల తవిటన్న, కిల్లారి నారాయనరావు, వాశ్తేటి సత్యనారాయణ, వాళ్ళ శ్రీరాములు నాయుడు, కురిటి దుర్గారావు, పి. వసంతరావు, వాళ్ళ సన్యాసినాయుడు, సురవరం పార్వతి, నదిమింటి అప్పల నాయుడు, పల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు సివ్వాల చంద్రశేఖర, బాడాన చిన్నారావు లు కలిసి 50 వేల రూపాయలు తూర్పు కాపు సామాజిక వర్గం భవన్ నిర్మాణానికి విరాళం ఈ సభలో అందించారు.

కోమర్తి 11వ టి.సిగా వైసీపీ ప్రతినిధి తోట భార్గవ్ ఎన్నిక

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని కోమర్తి నీటి యాజమాన్య సంఘం టి.సిగా వైసిపి ప్రతినిధి, తోట భార్గవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం 11వ ప్రాదేశిక సభ్యునిగా పోటీలో ఉన్న భార్గవ్ ఏకగ్రీవంగా ఎన్నికకాగ, 10వ టిసిగా, ముద్దాడ రాంబాబు(టిడిపి), 12వ టిసిగా పాలకొండ సూర్యనారాయణ(టిడిపి) ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. 11వ ప్రాదేశిక సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనా తోట భార్గవ్‌కు వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటిసి, నియోజకవర్గ యువ నాయకులు, డా.ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపి, ఆరంగి మురళీధర్, గోపాలపెంట మాజీ సర్పంచ్, తోట అప్పారావు అభినందనలు తెలియచేశారు.

ఇంధన పొదుపు.. భవితకు మదుపు

ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఇంధనాన్ని పొదుపుగా వాడటం ద్వారా భవిష్యత్తులో దేశానికి విద్యుత్తు సమస్య లేకుండా చేయవచ్చని శ్రీకాకుళం జిల్లా తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజినీర్ నాగిరెడ్డి కృష్ణమూర్తి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ నుంచి పొట్టి శ్రీరాములు కూడలి మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకూ విద్యుత్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎస్ఈ ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. రోజురోజుకూ దేశంలో విద్యుత్ వినియోగం పెరిగిపోతోందని, దీనిని తగ్గించే ఉద్దేశ్యంతో సంప్రదాయేతర ఇంధన వినియోగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహోద్యమంగా విద్యుత్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సౌరశక్తి వినియోగం ఇటీవల కాలంలో బాగా పెరుగుతోందని తెలిపారు. ఇంధన పొదుపు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతీ ఏటా డిసెంబరు 14 నుంచి 20 వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతీ పౌరునిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. వారోత్సవాల్లో భాగంగా చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఈపిడిసిఎల్ ఈఈ లు సురేష్ కుమార్, యోగేశ్వరరావు, భయన్నాయుడు, ఆనంద్, పలువురు డిఈ లు, ఏఈలు, ఇతర సిబ్బంది, వినియోగదారుల సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

18 నీటి సంఘాలు ఏకగ్రీవం

హర్షం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో 18 నీటి సంఘాలకు ఎన్నికలు ఏకగ్రీవం కావడంతో శాసనసభ్యులు గొండు శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఏకగ్రీవమైన నీటి సంఘాల చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు అభినందించారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగాయి. కూటమీ ప్రభుత్వం రైతులకు చేస్తున్న సహకారాన్ని తెలుసుకొని రైతులంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారని, దీని ద్వారా రైతులలో ప్రభుత్వంపై మరింత విశ్వాసం ఉన్నదని తెలుస్తుందని, వారి విశ్వాసాన్ని నిలబెట్టు కునేందుకు రైతులకు మరింత సహాయ సహకారాలు ప్రభుత్వం చేస్తుందని తెలియజేశారు. 18 నీటి సంఘాలు తెదేపా కైవసం చేసుకోవడంతో తెదేపా శ్రేణులు ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికార యంత్రాంగానికి, రైతులకు కూటమీ నాయకులకు, తెదేపా శ్రేణులకు అభిమానులకు ఎమ్మెల్యే శంకర్ అభినందించారు.

మెలియాపుట్టి : మెలియాపుట్టి మండల పరిధిలో 18 నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియలో 17 నీటి సంఘాలలో ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవంగా జరిగిందని ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భవానిశంకర్ తెలిపారు. మెలియపుట్టి మండల పరిధిలో 18 నీటి సంఘాలు ఉన్నప్పటికీ ఆప్సోర్ రిజర్వాయర్ పరిధిలో ఉన్న ఒక్క నీటి సంఘ ఎన్నిక నిర్వహించబడలేదని తెలియజేస్తూనే మిగతాగా జరిగిన 17 నీటి సంఘాల ఎన్నికలలో 17 నీటి సంఘాలు ఏకగ్రీవంగా జరిగాయన్నారు. అలాగే ఒక్కో నీటి సంఘం పరిధిలో ఆరు టీసీలు ఉన్నాయని తెలియజేస్తూనే మొత్తం 102 టీసీలలో పెద్దలక్ష్మీపురం గ్రామంలో రైతులెవరూ రాకపోవడం వల్ల ఆ టీసీలో ఎన్నిక జరగలేదని, మిగతాగా ఉన్న 101 టీసీలలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో సైతం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా జరిగినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

మరణానంతరం జీవం

ఉపాధ్యాయురాలు ఆరంగి విజయ్‌కుమారి దాతృత్వం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వైద్య విద్యార్థుల ప్రయోగాలకు తన పార్థివదేహాన్ని దానం చేస్తూ ఆరంగి విజయ్ కుమారి (58) అనే ఉపాధ్యాయురాలు మానవతా దృక్పథానికి నిదర్శనంగా నిలిచారు. తాను మరణించిన తర్వాత తన భౌతిక దేహాన్ని ఎంబీబీఎస్ విద్యార్థుల ప్రయోగాలకు అందజేయాలని 2023లో ముందే నిర్ణయించుకున్నారు. తన మరణానంతరం తన భౌతిక దేహాన్ని వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ప్రయోగాల నిర్వహణకు అందజేయాలని అంగీకార పత్రం సమర్పించి ఉన్నారు. శ్రీకాకుళం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.సి.రవి వెంకటాచలం ఈ విషయాన్ని తెలియజేశారు. ఆరంగి విజయ్ కుమారి కుటుంబం గతంలో కూడా ఇలాంటి దాతృత్వం ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ నెల 14న ఉదయం ఆమె కుమారుడు ఆమె పార్థివదేహాన్ని రిమ్స్ వైద్య కళాశాల అనాటమీ విభాగానికి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆమె చికిత్స పొందుతూ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె తీసుకున్న ఈ నిర్ణయం వైద్య విద్యార్థులకు ఉపయోగపడటమే కాకుండా, ఇతరులకు ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా వైద్య కళాశాల సిబ్బంది డాక్టర్ కెవి రాంప్రసాద్, డాక్టర్ ఎం.హేమ రాధిక, డాక్టర్ తరణి, అధ్యాపకులు, సిబ్బంది ఆరంగి విజయ్ కుమారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఒరియా మాధ్యమం కొనసాగించాలి

విశాలాంధ్ర - కంచిలి : రాష్ట్రంలో ఒరియా విద్యకు ప్రాధాన్యం ఇచ్చి ఒరియా మాధ్యమాన్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ఒరియా టీచర్స్ అసోసియేషన్ (అపోటా) డిమాండ్ చేసింది. ఈ మేరకు కంచిలిలో శనివారం సమావేశమైన అపోటా ప్రతినిధులు పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ఉన్న ఏకైక ఒరియా మైనార్టీ టీచర్స్ అసోసియేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం అలాగే విద్యాశాఖ అధికారులు రాష్ట్రస్థాయిలో నిర్వహించే సమావేశాలకు ఆహ్వానించాలని కోరారు. విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఒరియా ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగించి అవసరమైన ఉపా ధ్యాయులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు భాస్కర్‌పాడి, ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి, దుర్గాప్రసాద్‌పాడి, భగీరథి నాయక్, త్రినాథ్‌సాహు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆస్తులను ఆక్రమిస్తే చర్యలు తప్పవు : కమిషనర్

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన ఆస్తులను ఆక్రమించి తాత్కాలిక, శాశ్విత నిర్మాణాలు చేపడితే వారిపై చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు హెచ్చరించారు. శనివారం కాశీబుగ్గ పాత మున్సిపల్ బస్టాండ్ సమీపం, చాపల మార్కెట్ వెనుక భాగంలో మున్సిపల్ కాలువలు మరియు రోడ్డుపై ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్రమణలపై పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో వాటిని పరిశీలించి తొలగించడమైనదని తెలిపారు. జంట పట్టణాల పరిధిలో ఏ ప్రాంతంలో ఆక్రమణ జరిగిన సిబ్బంది గుర్తించి తొలగించాలని సూచించారు. దీంతో పారిశుద్ధ్య నిర్వహణకు మరియు ట్రాఫిక్ కు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ వినతి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి పలాస ఇందిరా గాంధీ చౌక్ వద్ద దివంగత ప్రధానమంత్రి ఇంద్ర గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌకు వద్ద గతంలో ఇందిరా గాంధీ విగ్రహం ఉండేదని రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమంలో భాగంగా, పలాస ఇందిరా చౌక్ చౌరస్తాలోని మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహాన్ని తొలగించడం జరిగిందని అన్నారు. మళ్లీ అదే చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహాన్ని పునఃప్రతిష్ఠ చేయటానికి అనుమతిని మంజూరు చేయవలసిందిగా కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు తంగుడు వీర్రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర - సోంపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మాకన్నపురం నీటి సంఘం అధ్యక్షునిగా పెద్ద కోదండరావు, ఉపాధ్యక్షునిగా శిలగాన సదానందం, కొర్లాం నీటి సంఘం అధ్యక్షునిగా రాంబుడ్డి జానకిరావు, ఉపాధ్యక్షునిగా ప్రత్తి చిరంజీవి ఎన్నికయ్యారు. బేసి రామ చంద్రాపురం నీటి సంఘం అధ్యక్షునిగా దాసరి దుర్యోధన, ఉపాధ్యక్షునిగా మద్దిల బాలాజీ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను ఆయా అధి కారులతో పాటు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు పర్య వేక్షించారు. చీకటి సోంపేట గొల్లవానిచెరువు నీటి సంఘం అధ్యక్షునిగా యోగేశ్వరరావు, ఉపాధ్య క్షుడుగా కేత చిరంజీవి ఎన్నికయ్యారు. జలంత్ర సోంపేట నీటి సంఘ అధ్యక్షునిగా చిత్రాడ కామేశ్వర రావు, ఉపాధ్యక్షుడుగా ఉట్ల గాంధీ ఎన్నికై నట్లు మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు తెలిపారు.

ఎచ్చెర్ల : మండలంలోని 9 నీటి సంఘాలకు ఎన్నికలు శనివారం ప్రశాంతంగా, ఏకగ్రీవంగా జరిగాయి. ఎస్ఎంపురం-1 నీటి సంఘానికి అధ్యక్షునిగా సంపతిరావు గణపతిరావు. ఎస్ఎంపురం -2 సంఘానికి పేడాడ చిట్టిబాబు, ధర్మవరం సంఘానికి రుప్ప ఆదినారాయణ, దుప్పవలసకు సనపల రామారావు. పొన్నాడకు పంచిరెడ్డి కృష్ణారావు, పూడివలసకు చిగిలపల్లి శ్రీనివాసరావు, కొత్తపేటకు గుండ దండాసి, కొంగరాంకు గోపిన శ్రీనివాసరావు, కుప్పిలికి అలుపన కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పలాసలో ఘనంగా ఉత్తరాంధ్ర భక్తి సమ్మేళనం

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పలాస రామకృష్ణ నరేంద్ర యువజన సేవా సంస్థ మరియు మంచినీళ్ల పేట శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఉత్తరాంధ్ర రామకృష్ణ - వివేకానంద భావ ప్రచార పరిషత్ భక్త సమ్మేళనం అశేష భక్త జనావళి మధ్య జరుగుతుంది. శుక్రవారం మొదలైన సమ్మేళనం ఆదివారంతో ముగుస్తుంది. దేశ వ్యాప్తంగా రామకృష్ణ మఠం, క్షేత్రాల నుంచి ప్రముఖ స్వామీజీలు విచ్చేసి ఉపన్యాసాలు, సత్సంగ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ ఆరవ భక్త సమ్మేళనం ఏర్పాటు పలాసకు దక్కడంతో అత్యంత భక్తి భావంతో నిర్వహిస్తున్నారు. గీత ఉపదేశ గ్రంథాలు, పుస్తక ప్రదర్శనలు చేపడుతున్నారు. ఆంధ్ర - ఒడిషా సరిహద్దు గ్రామాలతో పాటు పరిసర ప్రాంత భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు, రామకృష్ణ సేవా సంఘాలు భక్తులు సేవలు అందిస్తున్నారు.

స్వయంశక్తి మహిళా సంఘాల ప్రగతికి పది సూత్రాలు పాటించాలి : ఏపీఎం పైడి కూర్మారావు

విశాలాంధ్ర - మందస : స్వయంశక్తి మహిళా సంఘాల ప్రగతికి పది సూత్రాలు పాటించాలని ఏపిఎం పైడి కూర్మా రావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘం క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారమే సమావేశాలు నిర్వహించాలని, సంఘం సమావేశానికి ప్రతి సభ్యురాలు విధిగా హాజరు కావాలన్నారు. ఉద్దేశపూర్వకంగానే హాజరుకాని సభ్యురాలిని సంఘంలో కొనసాగనివ్వరాదని, సమావేశంలోనే అందరి సమక్షంలో పొదుపులు, అప్పులు వసూలు పారదర్శకంగా జరగాలన్నారు. సంఘం నిధి నుంచి అవసరం మేరకు సభ్యులకు తక్కువ వడ్డీకి సమావేశంలోనే అప్పులిచ్చి తిరిగి వాయిదాల ప్రకారం వసూలు జరపాలన్నారు. సభ్యురాలు వారీ,సంఘం వారీ లెక్కలు వివరంగా అందరికీ అర్థం అయినట్లు సంగ్రహ పట్టికలో పారదర్శకంగా నమోదు చేసుకోవాలని సమావేశం జరిగినప్పుడే మినిట్స్ తీర్మానం పుస్తకంలో రాసుకొని సంతకాలు చేయాలని సూచించారు. ఆదాయాభివృద్ధి కోసం మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం మాత్రమే సభ్యురాలు కి అప్పులు ఇచ్చుకోవాలని, సమానంగా పంచుకోరాదన్నారు. సమావేశాల దగ్గరకు వచ్చి వాయిదాల ప్రకారం అప్పు కట్టని ఏ సభ్యురాలు కి కూడా సంఘం ఆమోదం లేకుండా మళ్ళీ అప్పు మంజూరు చేయకూడదన్నారు. ఏ బ్యాంకు గాని ,గ్రామ సంఘం కానీ, శ్రీనిధి మహిళా బ్యాంకు గాని నేరుగా ఏ సభ్యురాలు కి అప్పు మంజూరు చేయరని, సంఘానికి మాత్రమే నేరుగా ఇస్తారని కాబట్టి అప్పుడు పూర్తిగా అప్పు తీర్చవలసిన బాధ్యత సంఘానికి మాత్రమే ఉంటుందన్నారు. ఈ సూత్రాలు కేవలం సభ్యురాలకు మాత్రమే కాదని సంఘానిదని అన్నారు. ప్రతి సంఘం నెలవారి గ్రామ సంఘం సమావేశాలకు హాజరై సామాజిక బాధ్యతలు పాటిస్తూ అర్హులందరూ ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని వివరించారు.

కాలుష్యం నివారణలో పునరుత్పత్తి శక్తి వనరులు అవసరం

విశాలాంధ్ర - నరసన్నపేట : పర్యావరణంలో కాలుష్యాన్ని నివారించేందుకు పునరుత్పత్తి శక్తి వనరులు అవసరమని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్, శాంతిహేమ్ అన్నారు. శనివారం జాతీయ ఇంధన వనరులు పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విధ్యార్థులకు కాలుష్య నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాంతిహేమ్ మాట్లాడుతూ పునరుత్పత్తి శక్తి వనరులైన సోలార్ శక్తి, పవన శక్తి, జలవిద్యుత్ శక్తి, గోబర్ గ్యాస్ శక్తి తదితర వనరులు వినియోగం పెంచినట్లయితే పర్యావరణం, వాతావరణలో కాలుష్యం నివారించగలమన్నారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు, పి.ఢిల్లేశ్వరరావు మాట్లాడుతూ ఒక దేశం అభివృద్ధి, ఆ దేశంలో ప్రజలు వినియోగిస్తున్న శక్తి వనరులు స్థాయిని బట్టి నిర్ణయించబడుతుందని తెలిపారు. ప్రజలు శక్తి వనరులును పొదుపుగాను, రాబోవు తరాల అవసరాలను పరిరక్షించే విధంగా వాడుకోవాలన్నారు. ప్రస్తుతం మనదేశంలో పునరుత్పత్తి కాని సహజశక్తి వనరులైన పెట్రోలియం, నేలబొగ్గు, సహజ వాయువులు చాలా పరిమితంగా ఉన్నాయని, వీటిని రాబోవు తరాల వారికోసం పరిమితంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-ఆమదాలవలస: సాగునీటి వినియోగదారుల ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగాయి. సాగునీటి సంఘాలు ఎన్నికలకు గాను ఈనెల 11వ తేదీన ఫా రం 3 నోటిఫికేషన్ జిల్లా అధికారులు విడుదల చేశారు. దీంతో అన్ని సాగునీటి సంఘాలకు ఇరి గేషన్ రెవిన్యూ పంచాయతీరాజ్ అధికారులు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు. శనివారం ఉద యం నుంచి రైతుల ఆనందోత్సాహాల మధ్య ఎన్ని కల కేంద్రం హడావుడి నెలకొంది. తొగరాం, చింతా డ, కొర్లకోట 1,2, గుత్తావల్లి, దూసి, సాగునీటి సంఘాలకు అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఒక్కో సంఘానికి 12 టెరి టోరియల్ కాన్స్టిట్యూషన్స్ ఉండగా ముందుగా టీసీలను ఎన్నికల అధికారులు ఎంపిక చేశారు. మధ్యాహ్నం 12 మంది టీసీలలో ఒకరు అధ్యక్షు లుగాను మరొకరు ఉపాధ్యక్షులుగాను ప్రమాణ స్వీకార పత్రాలను అందుకున్నారు.తొగరాం సంఘానికి దేశలంక రమణ, బుడుమూరు శ్రీరామ్ మూర్తులు అధ్యక్ష ఉపాధ్యక్షులుగాను, గుత్తావెల్లి నీటి సంఘానికి పొట్నూరు కొండయ్య, కూన సుద ర్శనరావు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. చింతాడ సంఘ అధ్యక్షునిగా కోయిలాపు రాజారావు, ఉపాధ్యక్షునిగా రావాడ రవికుమార్ ఎంపి కయ్యారు. దూసి సాగునీటి సంఘానికి బాలకృష్ణ, గురుగుబెల్లి రాజశేఖర్ ఉపాధ్యక్షులుగా ఎంపిక య్యారు. కొర్లకోట ఒకటి, రెండు లకు అధ్యక్షు లుగా గురుగు బెల్లి అప్పలనాయుడు, ఉపాధ్య క్షులుగా బొడ్డేపల్లి దశరథ రావు లక్ష్మీనారాయణ ఎంపికయ్యారు. వారం రోజులుగా అధికార పార్టీ సాగునీటి సంఘాల ఎన్నికలపై సమీక్షలు నిర్వ హించి అధికారులు లో హడావుడి సృష్టించిన ప్పటికీ ప్రతిపక్ష వైసిపి కి అభిమాన రైతులు ఈ ఎన్నికలకు గైర్హాజరు కావడంతో ప్రశాంతంగా ఎన్నికలు ఏకగ్రీవంగా సాగాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. 1997లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ మొదలైంది. ఆ తరువాత మరో మారు రెండు వేల ఒకట్లో జరిగాయి. అప్పటినుంచి మళ్లీ కూటమీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సాగునీటి సంఘ ఎన్నికలు ప్రాధాన్యత సంత రించుకున్నాయి. ఈ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, బోరా గోవిందరావు, గోపి మాస్టర్, ఉదయ్ కుమార్, కోరుకొండ వెంకటరమణ, తాంద్ర హరి, తది తరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం నిరంతర ప్రక్రియగా అలవర్చుకోవాలి : సీఐ అంబటి

విశాలాంధ్ర - టెక్కలి : ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం నిరంతర ప్రక్రియగా అలవర్చుకోవాలిని సీఐ అంబటి. విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక అంబేద్కర్ కూడలిలో విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదివే మిత్రులతోనే ఎక్కువగా స్నేహం చేసుకోవాలని అన్నారు. సామాజిక, సంస్కృత, తెలుగు సాహిత్యం, విశాలాంధ్ర సాహిత్యం, కమ్యూనిస్టు మార్క్సిజం, తెలుగు నవలలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, తెలుగు వ్యాకరణం, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, విద్య తదితర రంగాలకు చెందిన పుస్తకాలను అభ్యసనమనేది నిరంతర ప్రక్రియగా అలవర్చుకోవాలి సూచించారు. ప్రతి ఒక్కరూ విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని వినియోగించుకొని, తమ మేధాశక్తిని పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోపి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసముద్రం సూర్యం, రాంజీ పాల్గొన్నారు.

గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా భాస్కర్ గౌడ

విశాలాంధ్ర - మెళియాపుట్టి : రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియామకమైన తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ శనివారం విజయవాడలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ స్థానిక విలేకరులతో ఒక ప్రకటనలో మాట్లాడుతూ నా పైన నమ్మకంతో నాకు గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియామకం చేయడం పట్ల కృతజ్ఞత వ్యవహరించి నాకు అప్పజెప్పిన పనిని నేను సకాలంలో పూర్తి చేస్తానని నాకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి విజయవాడలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కలిసి ఆయనతోపాటు గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ కు సైతం పాతపట్నం నియోజకవర్గ మెలియాపుట్టి మండల దేశం పార్టీ యువత అధ్యక్షులు బస్వ పరమేశ్వర్ రెడ్డి, మెలియాపుట్టి మండల దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉర్లన వసంత్, యూనిట్ ఇన్చార్జ్ మండల ఎల్లం నాయుడు, శ్రీనివాస్, శశి, మధు, దిలీప్ కుమార్ నాయక్, సంతోష్ కుమార్ నాయక్ తదితరులు ఘనంగా సన్మానించారు.

ప్రారంభమైన సహస్ర పూర్ణచంద్ర మహోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : పిఎన్ కాలనీలో వరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో శనివారం ప్రారంభమైన సహస్ర పూర్ణచంద్ర దర్శన శతాభిషేక మహోత్సవ కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు, పండితులు స్వాగతం పలికి వేద మంత్రాలతో అర్చనలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సహస్ర పూర్ణచంద్ర దర్శన మహోత్సవ కార్యక్రమం శని, ఆది, సోమ మూడు రోజులపాటు పూజా

కార్యక్రమాలు నిర్వహించనున్నారని ప్రత్యేక పూజలులో కూర్చున్న డాక్టర్ నిక్కు అప్పన్నదంపతులు, వేద పండితులు నిర్వాహకులు తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు, స్థానిక కూటమీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
కావాల్సిన ప్రాంతాలు :
సంప్రదించవలసిన నెం :
సనపల రమేష్, జిల్లా బ్యూరో చీఫ్
7569642555

క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్‌ను ఆవిష్కరించిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకేఎం) "సెడాన్ టు ది కోర్"గా రూపొందించబడిన పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని శుక్రవారం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటర్ ప్రాంతీయ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ కార్బన్ న్యూట్రల్ లక్ష్యాలను సాధించడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం అధునాతన 5వ తరం హైబ్రిడ్ టెక్నాలజీని కలిగి ఉందన్నారు. ఈ కొత్త మోడల్ అత్యాధునికమైన సేఫ్టీ ఫీచర్లు, మెరుగైన ఎక్స్‌టీరియర్స్ ఇంటీరియర్‌లు, సౌకర్యవంతమైన సాంకేతికత అనుసంధానితతో సాటిలేని అధునాతనతను తెస్తుందన్నారు. తద్వారా ఆల్-న్యూ క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం వినియోగదారుల అంచనాలను మించిన అనుభవాలను అందిస్తుందన్నారు. పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ విద్యుత్ వాహనంలో సమర్థవంతమైన 2.5 లీటర్ డైనమిక్ ఫోర్స్ ఇంజిన్ వుందని, ఇది 3200 ఆర్ పి యం వద్ద 221 ఎన్.ఎం టార్క్‌ను అందిస్తుందన్నారు. ఎలక్ట్రానిక్‌గా నియంత్రిత నిరంతర వేరియబుల్ ట్రాన్స్‌మిషన్ (ఈ సివిటి)తో జత చేయబడిన ఈ వాహనం మృదువైన డైనమిక్ డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తుందని చెప్పారు.

లోక్ అదాలత్‌లో 193 పరిష్కారం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : స్థానిక మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జి పి. పరేష్‌కుమార్ పర్యవేక్షించారు. పలు కేసుల్లో కక్షిదారులకు కేసుల పర్యావసానాలు వివరించి 193 కేసులను పరిష్కరించడంతో పాటు రూ॥25,920/-లు జరిమానాలు వసూలు చేసారు. 6 సివిల్ తగాయిదాలు, 25 ఎక్సైజ్, మూడు పోలీస్ స్టేషన్లకు చెందిన 22కేసులతో పాటు నేరాలు అంగీకరించిన 124 కేసులు, శిక్షల తగ్గింపు వేడుకోలు కేసులు 16 వీటిల్లో ఉన్నాయి. రాజీ కాదగ్గ కేసుల్లో సామరస్యతతో పరిష్కరించుకోవడం ద్వారా వైషమ్యాలు తొలగుతాయని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు జూనియర్ సివిల్ జడ్జి పరేష్‌కుమార్ అభిప్రాయపడ్డారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. రమణయ్య, కార్యదర్శి ఎస్వీఎస్ రంగారావు, కోశాధికారి ఆర్. దేవరాజ్, లోక్ అధాలత్ సభ్యులు ఆర్. వరలక్ష్మి, జి.సీతయ్య, న్యాయవాదులు నాగరాజ్ పాత్రో, రాంబాబు, ప్రసాద్, ఏ.సత్యన్నారాయణ, బి. జగ్గారావు, మనోజ్‌కుమార్, ఏ. నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘ సభ్యులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని 6 సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో టి.సిలుగా, డి.సిలుగా ఏకగ్రీవంగా ఎన్నికయైన అభ్యర్థులకు ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అభినందనలు తెలియ చేశారు. మండల పరిధిలోని నడగాం, లుకులాం, ఉర్లాం, సత్యవరం, కోమర్తి, కిళ్ళాం సాగునీటి సంఘాలకు, 72టి.సిలకు ఎన్నికలు జరిగాయి. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ రైతాంగానికి తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గత ఐదేళ్ళలో సాగునీటి సంఘాలకు, సాగునీటి కాలువల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరాదరణకు గురైన సాగునీటి సంఘ కాలువలకు మరమ్మత్తులు చేపట్టి, రైతులు పండించే పంటలకు ఆటంకం లేకుండా సాగునీరు అందించామని తెలిపారు. అలాగే రైతులు పండిన వరి పంటలకు రైస్ మిల్లులకు పంపించిన 24గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందని అన్నారు. నియోజకవర్గంలోని సాగునీటి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా అభ్యర్థులను గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

సిటిజన్ వెల్ఫేర్ సొసైటీకి నావంతు సహకారమందిస్తా!

కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు

విశాలాంధ్ర - నరసన్నపేట : నరసన్నపేట సిటిజన్ వెల్ఫేర్ సొసైటీకి నా వంతు సహకారం అందిస్తానని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, రోణంకి కృష్ణం నాయుడు అన్నారు. శనివారం స్థానిక ఇందిరా నగర్ కాలనీలో చైర్మన్, కృష్ణం నాయుడుకు నరసన్నపేట సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ ఘనంగా సన్మానం చేశారు. ఈ సంధర్భంగా సొసైటీ హానరీ అధ్యక్షులు, పుచ్చల విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు తప్పనిసరిగా ప్రభుత్వం నుండి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. అలాగే సొసైటీ నిర్వహించే ప్రతీ కార్యక్రమానికి మీరు సహాయం అందివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు, సువ్వారి మురళీధరరావు, కార్యదర్శి, మార్పు విజయ్‌కుమార్, కోశాధికారి, ఉప్పాడ పూర్ణారావు, ప్రతినిధులు, జామి కామేశ్వరరావు, ధర్మాన వెంకటరమణ, సిహెచ్.దుర్గాప్రసాద్, టి.జగ్గారావు, ఎన్.ఉత్తరుడు, సిహెచ్.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్లో 247 కేసులు రాజీ

విశాలాంధ్ర - పలాస : పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అద్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్అధాలత్ లో 247 కేసులు రాజీ అయ్యాయి. వీటిలో పలాస, వజ్రపుకొత్తూరు మండలాలోని ఎక్సైజ్ కేసులు 159 కేసులు రాజీ చేసి వారి నుంచి 7,25,800 రూపాయలు జరిమానా వసూలు చేశారు. మున్సిపల్ యాక్ట్ కేసులు 11 రాజీ చేసి వారి నుంచి 25,89,493 రూపాయలు జరిమానా వసూలు చేశారు. మనోవర్తి కేసులు రెండు రాజీ పడగా, ఎన్ఐ యాక్స్ కేసులు 9 రాజీ అయ్యాయి. అదే విదంగా ఐపిసిలో రాజీ పడదగ్గ కేసులు 53 రాజీ చేశారు. మెత్తం క్రిమినల్ కేసులు 234 రాజీ పడగా, సివిల్ భూతగాదా కేసులు 13 రాజీ కాగా, క్రిమినల్, సివిల్ కేసులు కలిసి లోక్అధాలత్లో మెత్తం 247 కేసులు రాజీ కాబడ్డాయి. ఈ లోక్అధాలత్ లో పి.పి. రమేష్, బార్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.విశ్వేశ్వరరావు, పిండి వెంకటరావు, న్యాయవాదులు పైల రాజారత్నంనాయుడు, వి.ఎల్.నారాయణ, బికెఆర్పి కె.దేవరాజు, రవికుమార్, కె.ప్రభాకర్, రవికుమార్ పట్నాయక్, ఘని, కోత రజనికుమార్, సుధారాణి, తాండ్ర మురళి, శ్యామ్, ఎస్.వి.రమణ, అంది రామక్రిష్ణ, నాగేశ్వరరావు, ఎక్సైజ్, పొలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడాకారుడు లోకేష్‌కు ఘనసన్మానం

విశాలాంధ్ర - పలాస : పోలియో వ్యాధి కారణంగా తన కుడి కాలు పూర్తిగా నిస్సహాయ స్థితిలో ఉన్నప్పటికీ తనకు స్పోర్ట్స్ మీద ఉన్న అపారమైన మక్కువ కారణంగా అథ్లెటిక్స్ లో అంచెలంచెలుగా ఎదిగి అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు. పలాస మండలం రెంటికోట గ్రామానికి చెందిన మంత్ర.లోకేష్, పుట్టుకతోనే పోలియో వలన అంగ వైకల్యం ఏర్పడింది.నిరుపేద కుటుంబానికి చెందిన లోకేష్ కు స్పోర్ట్స్ అంటే చాలా మక్కువ.ఇది గమనించిన స్థానిక స్కూల్ పి.ఈ.టి లోకేష్ కు అథ్లెటిక్స్ లో శిక్షణ ఇచ్చారు.దీంతో పట్టువదలని విక్రమార్కుడిలా తనకున్న వైకల్యాన్ని భేఖాతర్ చేస్తూ ఇంతింతై వటుడింతై అన్నట్లు రాష్ట్రీయ,జాతీయ స్థాయి కాకుండా అంతర్జాతీయంగా పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.థాయిలాండ్ లో జరిగిన అంతర్జాతీయ పారా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో హై జంప్ విభాగంలో బంగారు పతకాన్ని, లాంగ్ జంప్ విభాగంలో రజిత పతకాన్ని గెలుచుకుని భారతదేశ జండాని రెపరెపలాడించి శనివారం పలాస చేరుకున్న నేపథ్యంలో క్రీడాభిమానులు, గ్రామస్తులు లోకేష్ కు ఘణ స్వాగతం పలికి పూలమాలలతో ,దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెంటికోట సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, కొరికాన శంకర్, ఖగేశ్వర దొర,రాజు మంత్ర, వెంకట్ మంత్ర తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలతో ఇరువర్గాలకు న్యాయం

విశాలాంధ్ర - పొందూరు : లోక్ అధాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఇరువర్గాలకు సమన్యాయం లభిస్తుందని జూనియర్ సివిల్‌జడ్జి బి.జ్యోత్స అన్నారు. స్థానిక జ్యుడిషియల్ పస్టుక్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లోక్అధాలత్ ద్వారా క్రిమినల్ కేసులు 56, ఎక్సైజ్ కేసులు 75, పెట్టీ కేసులు 83, సివిల్ కేసులు 4తో కలిపి మొత్తం 218 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అధాలత్ మెంబర్ జి.అశోక్, న్యాయవాదులు బ్రహ్మాజీ, కిరణ్, రామ్మోహన్, సురేష్, రాము, పొందూరు, జి.సిగడాం పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో 4 పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర - పొందూరు : మండలం కోటిపల్లి గ్రామంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు పూరిల్లు పూర్తిగా దగ్ధ మయ్యాయి. ఉదయం 8.50 గంటల సమ యంలో పిల్ల సన్యాసమ్మ ఇంటిలో చెలరేగిన మంటలు ప్రక్కనే ఉన్న పూరిల్లులకు అంటు కోవడంతో నాలుగు కుటుంబాలు సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. ఒక్క సారిగా చెలరేగిన మం టలు ప్రక్కనున్న గృహాలకు అంటుకోవడంతో గ్రామస్థులు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. మంటలు ఉధృతంగా ఉండడంతో ఏమీ చేయలేక పోయారు. గ్రామానికి చెందిన అన్నంనాయుడు అగ్నిమాపక కేంద్రానికి చేరుకొని మంటలను అదుపుచేసారు. అప్పటికే పల్ల సన్యాసమ్మ ఇంటితో పాటు పల్ల లక్ష్మి, పల్ల ఆశిరి నాయుడు, పల్ల మంగమ్మ పూరిల్లుతో పాటు ఇంటిలో సర్వస్వం అగ్నికి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ 6 లక్షల విలువైన నగదు. ఆభరణాలు కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. కాలిపోయిన ఇళ్ళను ఎంఎల్ఎ రవికుమార్. రెవెన్యూ అధికారులు పరిశీలించారు. కాలిపోయిన ఇళ్ళకు పక్కాగృహాలు మంజూరు చేస్తామని బాధితులకు ఎం.ఎల్ఎ హామీ ఇచ్చారు.

పైడిభీమవరం పారిశ్రామిక వాడకు కొత్త జీవం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర - రణస్థలం : రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడి రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. పైడి భీమవరంలోని డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ లో ఎచ్చెర్ల, రణస్థలం, పూసపాటిరేగ, భోగాపురం మండలాలలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులతో శనివారం ఆయన స్థానిక ఎమ్మెల్యే ఎన్ ఈశ్వరరావు, భోగాపురం ఎమ్మెల్యే లోకం మాధవి లతో కలసి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లా డుతూ పారిశ్రామికవేత్తలు వారు ఎదుర్కొం టున్న సమస్యలను తెలుసుకునేందుకు సమావేశం ఏర్పాటు చేశామని, ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరిస్తామని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి భరోసా ఇచ్చినట్లు చెప్పారు. పైడి భీమవరం పారిశ్రామిక వాడలో మంచినీటి లభ్యత పట్ల ఆందోళన వ్యక్తమవుతోందని, తారక రామ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి ఆ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. వ్యర్థ జలాల నిర్వహణ కోసం చిన్న పరిశ్రమలన్నీ కలిసి ముందుకు వస్తే కేంద్రం ఇచ్చే 70 శాతం గ్రాంట్ తో ట్రీట్మెంట్ ప్లాంట్లను నెలకొల్పవచ్చని, వ్యర్థ జలాలను శుద్ధ జలాలుగా మార్చి స్థానిక అవసరాలకు వినియోగించు కోవచ్చని, ఆ దశగా పరిశ్రమలు ప్రయత్నించాలని కోరారు. యువతలో నైపుణ్య అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని, పైడి భీమవరం పారిశ్రామిక వాడలో ప్రస్తుతం 30 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా ఆ సంఖ్యని 50 వేలకు పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. శ్రీకాకుళం ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అండ్ సేఫ్టీ కౌన్సిల్ (సిస్కో)ను పూర్తిస్థాయిలో పనిచేసేలా ఆదేశించి నట్లు వివరించారు. పారిశ్రామిక వాడలో కాలుష్య నియంత్రణ కోసం కఠినమైన ఆంక్షలను విధించినట్లు మంత్రి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా రాష్ట్రానికే తలమానికమైన పైడి భీమవరం పారిశ్రామిక వాడను మరింత అభివృద్ధి చేసేందుకు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు వివరించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు విస్తృత ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు.

కులగణన చేపట్టాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఎస్సీల జీవన విధానం, పరిస్థితులపై పూర్తిస్థాయిలో కులగణన నిర్వహించాలని, ఎస్సీ వర్గీకరణతో ఎస్సీలకు తీవ్ర నష్టం కలుగుతుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల దుర్గారావు అన్నారు. నగరంలోని ఇలిసిపురం అంబేద్కర్ మందిరంలో దళిత మహాసభ దళిత హక్కుల పరిరక్షణ సమితి మాల ఉద్యోగుల సంఘం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ వర్గీకరణ పేరుతో ఎస్సీల మధ్య చిచ్చుపెట్టి ఓటు బ్యాంకు రాజకీయాలను చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీల్లోని 59 ఉపకులాల్లో కేవలం రెండు, మూడు కులాలకే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్సీలకు రావల్సిన బ్యాక్‌లాగ్ పోస్టులు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇస్తున్న పథకాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎట్రాసిటీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఏ రాజకీయ పార్టీ కూడా ఈ చట్టాన్ని బలోపేతం చేస్తామని ముందుకు రాకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో 35 కోట్ల జనాభాలో సమయంలో 15 ప్లస్ ఆరు ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, ప్రస్తుతం 140 కోట్ల జనాభా ఉన్న పరిస్థితుల్లో రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఎస్సీల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఎస్సీల్లో 59 కులాల వారు ఐక్యత ఉంటూ ప్రభుత్వం నుంచి రావల్సిన బడ్జెట్, నిధులు, విధులు, సబ్‌ప్లాన్ నిధులు, బ్యాక్ లాగ్ పోస్టులు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంజి ఆర్ ఎజ్రా, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కో- కన్వీనర్ దండాసి రాంబాబు (జాన్), దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అంపోలు ప్రతాప్, మాల ఉద్యోగుల ఐక్యవేదిక ప్రతినిధి శీర రమేష్‌బాబు పాల్గొన్నారు.

నీటి సంఘాలకు ఏకగ్రీవ ఎన్నికలు

విశాలాంధ్ర - మందస : మందస మండలంలో నీటి సంఘాలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కూటమి పార్టీలకు చెందిన టిడిపి జనసేన బీజేపీ పార్టీలకు చెందిన అభ్యర్థులు నీటి సంఘాల సభ్యులుగా, అధ్యక్షులుగా పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష ఉపాధ్యక్షులు గా ఎన్నికయిన వారి వివరాలను మందస నీటి పారుదల శాఖ ఏఇఎస్‌వీ శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. సనాముది (1) నీటి సంఘానికి అధ్యక్ష ఉపాధ్యక్షులు గా రట్టి లింగరాజు కొనారి సింహాద్రి (2) కలింగదల్ రిజర్వాయరు కుడి ఎడమ చానల్స్ కు బిశ్వల్ దాలిబందు మడియా కృష్ణ చంద్ర బేసి భీమరావు రామకృష్ణ పానిగ్రాహి అంబుగాం గేదెల నాయుడు చెరువు ఆయకట్టు దారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గా రెల్ల జానకమ్మ , మండల మాధవరావు చీపీ గెడ్డ అయ కట్టు దారుల సంఘానికి సవర హీరా,బెహరా త్రినాథ్ గోపాల సాగరం ఆయకట్టు దారుల సంఘానికి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా బెహరా తిరుపతి,పాలాకి భాస్కరరావు ,మఖరజోల సంకుజోడు సిస్టమ్ కు అధ్యక్ష ఉపాధ్యక్షులు గా జి భీమారావు,గున్న ధనుంజయాలు ,దేవుపురం దామోదర సాగరం రిజర్వాయరు అయకట్ట దారుల సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు గా గేదెల దుర్యోధన,బి విశ్వనాథం, డబారు సింగి రిజర్వాయరు ఆయకట్టు దారులు సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు గా దుంకురుబాల కృష్ణ. మామిడి కేశవరావు, మూలిపాడు, పెద్ద ట్యాంకు నీటి వనరు సంఘానికి కోనారి కాళిదాసు,వై పాపారావు కొత్తపల్లి సనాముది ట్యాంకు ఆయకట్టుకు అధ్యక్ష ఉపాధ్యక్షులు గా జి.నారాయణరావు, ఎస్ పాపారావు, ఎన్నికయినట్టు ఆయన తెలిపారు.

కవిటి : మండలం 5 గ్రామాలలో చెరువులు సంఘ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయనీ మండల ఎన్నికల అధికారి, ఇరిగేషన్ డిఈ నారప్ప,తాహసిల్దార్ మురళీ మోహన్ బెహరా తెలిపారు.మండలంలోని ఐదు సాగునీటి సంఘాలకు రాజపురం సాగునీటి సంఘం నామినేషన్లు దాఖలు కానందున వాయిదా పడినట్లు స్థానిక ఎన్నికల అధికారి,మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. మిగిలిన నాలుగు సాగునీటి సంఘాలలో సభ్యులను,అధ్యక్ష, ఉపాధ్యక్షులను ప్రశాంతంగా ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. గొర్లపాడు సాగునీటి సంఘ%శీ% అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా బి లక్ష్మయ్య,ఆర్ దుదిష్టిరావు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి,పి ఆర్ ఏ ఈ ఈ వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు.నెలవంకలో సాగునీటి సంఘం ఎన్నికలలో అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా దుర్గాని వెంకటరావు,సైను ఈశ్వరరావు ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ఉప తహసిల్దార్,ఎం కృష్ణమూర్తి తెలిపారు.కరాపాడు 1లో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కోళ్ల రేలంగి, బోర కర్రయ్య ఎన్నికయ్యారు. కరాపాడు 2లో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా రావాడ లోకనాథం, రావాడ బోనమాలి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక పత్రాలను ఎన్నికల అధికారులు అందజేశారు. ఈ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కవిటి మండల ఎస్సై రవివర్మ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారులు, పిఓలు, ఏపిఓలు, వీఆర్వోలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పొందూరు : పొందూరు మండలంలో సాగునీటిసంఘాల ఎన్నికలు ప్రశాం తంగా ముగిసాయి. వైసీపీ అధినేత నీటిసంఘం ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటిం చడంతో వైసీపీ పోటీకి దూరంగా ఉంది. అయితే మండలంలో కూటమిపార్టీలో వర్గాలకు అవకాశం ఉందనే సమాచారంతో ఎంఎల్ఎ రవికుమార్ ఒక టీసీకి కూటమిలో రెండవ వ్యక్తి పోటీచేయడానికి వీలులేదని ఆదేశించడంతో ప్రతీ నీటిసంఘంలోను అధ్యక్ష, ఉపాధ్య క్షులతో పాటు టీసీ సభ్యులు ఎన్నికల ఏకగ్రీవంగా జరిగింది. మండల కేంద్రం పొందూరు మేజర్ పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు సాగునీటి వినియోగదారుల సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా , అనకాపల్లి సత్యం, అనకాపల్లి అప్పన్నలు ఆకగ్రీవంగా అనుకోన్నారు. ముఖ్యంగా అత్యంత కీలక మైన గోరింట సాగునీటి వినియోగదారుల సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా గురుగుబెల్లి. ఇందుదరుడు, దుంపల సత్యం. పెనుబర్తి సాగునీటి వినియోగదారుల సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా గురుగుబెల్లి రామారావు. పొన్నాడ కృష్ణారావు. బొడ్డేపల్లి సాగునీటి విని యోగదారుల సంఘానికి అధ్యక్ష ఉపాధ్యకులుగా దుప్పల జగనోనరావు. బొడ్డేపల్లి రాజా సాగునీటి వినియోగదారుల సంఘానికి అధ్యక్ష ఉపాధక్షులుగా దానేటి నాయకుడు బందాపు శ్రీనివాస రావు అదికారులు పాల్గొన్నారు.

జలుమూరు : మండల కేంద్రం జలుమూరు భారీ నీటి సంఘ అధ్యక్షులుగా కరవంజ మాజీ సర్పంచ్ సీనియర్ టిడిపి నాయకుడు జుత్తు అప్పలనాయుడు శనివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షులుగా సీనియర్ నేత మండల కేంద్రం జలుమూరు అక్క జోష్యల ఉమా దత్తు బాబు ఎన్నికయ్యారు. వారితోపాటు పదిమంది టీసీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నికైన వీరికి తెలుగుదేశం పార్టీ నాయకులు బగ్గు గోవిందరావు, మునుకోటి దామోదర్ రావు, పంచిరెడ్డి రామచంద్రరావు, తర్ర పార్థసారథి, పలువురు నేతలు అభినందనలు తెలుపుతూ కార్యాలయం ఆవరణలో ఆనందాన్ని పంచుకున్నారు.

పోలాకి : మండలంలో సాగునీటిసంఘం ఎన్నికలు పోలాకి, మబగాం, ఈదులవలస, యాట్ల బసివలస, ఉరజాం గ్రామాల్లో ఐదు చోట్ల ఎన్నికలు నిర్వహించినట్లు తహశీల్దార్ సురేష్ కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల పర్యవేక్షణలో శనివారం నిర్వహించిన నీటి సంఘాలు ఎన్నికల్లో 72 టీసీలుగాను 69 టీసీలుకు ఏకగ్రీవం జరిగినట్లు ఆయన వెల్లడించారు. మూడు టీసీలకు మాత్రం కాస్త పోటీ జరిగినట్లు తెలిపారు. పోలాకి జెడ్పీ హైస్కూల్ లో 12 టీసీలు ఏకగ్రీవంతో టిడిపి నాయకులు మిరియాపిల్లి వెంకటప్పలనాయుడు అధ్యక్షులు గాను పంచి రెడ్డి రాజులు ఉపాధ్యక్షులు గాను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ బైరి భాస్కరరావు మాజీ సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రాంబాబు పంచిరెడ్డి సింహాచలం ఉప్పాడ అప్పల రెడ్డి తార రామకృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు.

వజ్రపుకొత్తూరు : మండలం లోని రిట్టపాడు -1మరియు 2 మైనర్ ఇరిగేషన్ నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయని ఎన్నికల అధికారి మురళీ కృష్ణ తెలిపారు.శనివారం పల్లిసారది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో టీ సి సభ్యుల ఎన్నికలను అధికారులు నిర్వహించారు.ఒక్కొక్క నీటిసంఘానికి ఆరుగురు చొప్పున 12 మంది టీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వైఎస్ఆర్సీపీ నీటి సంఘాల ఎన్నికలు బహిస్కరించడంతో ఎవరు పోటీ లో లేక పోవడం తో ఎన్నికలు ప్రాంతంగా ముగిశాయి.రిట్టపాడు 1,2 మైనర్ ఇరిగేషన్ నీటి సంఘాల అధ్యక్షులుగా పిన్నింటి రామారావు,గున్న జయరాం, ఉపాధ్యక్షులుగా గోనప జోగారావు,బొంగి భాస్కర్ రావు ఎన్నికైనట్లు అధికారులు ధృవీకరణ పత్రాలు అందజేశారు. రెండు నీటి సంఘాలు టిడిపి,జన సేన మద్దతు దారులు చెరో ఒకటి చప్పున కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులను టిడిపి నాయకులు దువ్వాడ హేమ బాబు చౌదరి, బి శశి భూషణ్, విశ్వనాధం, దుర్యోధన తదితరులు అభినందనలు తెలిపారు.

శ్రీకాకుళం టౌన్ : జిల్లాలోని బి ఆర్ ఆర్ వంశధార, నారాయణపురం ఆనకట్ట, అలాగే మైనర్ ఇరిగేషన్ కింద మొత్తం 2628 నీటి సంఘాల ప్రాదేశిక స్థానాలకు శనివారం ఎన్నికలు జరగగా 2606 స్థానాలకు ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయి. పలు కారణాలతో ఇంకా 22 ప్రాదేశిక స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 344 నీటి సంఘాలకు గాను రెండు మినహా మిగతా అన్నిచోట్ల ప్రశాంతంగా ఎన్నికల ఘట్టం ముగిసింది. ఎన్నికలలో ఆయా చోట్ల గెలుపొందిన వారికి సంబంధిత అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలకు అనుగుణంగా, ఎన్నికల ప్రక్రియను సజావుగా ప్రశాంతంగా పూర్తి చేసేందుకు జెసి గత కొద్ది రోజులుగా పలు సూచనలు జారీ చేశారు. అంతేకాకుండా ముగ్గురు ఆర్డీవోలతో శనివారం ఉదయం నుంచి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వంశధార, జల వనరుల శాఖ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో జిల్లాలో ప్రక్రియను సజావుగా పూర్తి చేయగలిగారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత గెలుపొందిన సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షులకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

కొత్తూరు : మండల కేంద్రం కొత్తూరు. నీటి వినియోగ సంఘం అధ్యక్షులు గా గోగుల చిట్టిబాబు ఉపాధ్యక్షులుగా లోతుగెడ్డ ఆనందరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు టీ.సి ల.. మెంబర్లుగా లోతుగెడ్డ కృష్ణ లంక వలస సూర్య నారాయణ, సారిపిల్లి నాగభూషణ్ రావు,పెద్దకోట వైకుంటరావు లు ఎన్నికయ్యారు. తండ్రి పదవీ లో తనయుడు. కాగా కొత్తూరు నీటి వినియోగ సంఘం అధ్యక్షులుగా ఎన్నికయిన గోగుల చిట్టిబాబు తండ్రి దివంగత గోగుల మోహనరావు నాయుడు. కూడా . గతం లో కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులుగా పనిచేశారు

కొత్తూరు : కొత్తూరు మండలం కర్లెమ్మ గ్రామ సాగునీటి సంఘం ఎన్నికలు టీడీపీ నాయకులు కర్లెమ్మ ఏకగ్రీవం అయ్యాయి. ఈ ఎన్నికలో కర్లెమ్మ సాగునీటి సంఘం అధ్యక్షులుగా మాజీ ఉప సర్పంచ్ బోర శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా మాజీ సర్పంచ్ పడాల వెంకట కృష్ణలను ఎన్నుకున్నారు. సభ్యులుగా ఎద్దు లక్ష్మణ రావు, కనపాకల కళావతి, ఆదాడ తిరుపతి, రఘుమండల సింహాచలం ఎన్నుకోవటం జరిగింది.

నరసన్నపేట : మండలంలోని సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికల్లో బొడ్డవలస టి.సిగా, నడిమింటి శిమ్మన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా టి.సిగా ఎన్నికైన నడిమింటి శిమ్మయ్యకు, మండల ఎన్నికల అధికారి, ఎంఈవో, యు.శాంతారావు ధృవపత్రాన్ని అందచేశారు.

ఏకగ్రీవంగా 'చిక్కాలవలస' సాగునీటి సంఘం ఎన్నికలు

మండలంలోని శనివారం నిర్వహించిన సాగునీటి సంఘం ఎన్నికల్లో చిక్కాలవలస సచివాలయం పరిధిలో చిక్కాలవలస అభ్యర్థి, కోళ్ళ గోవిందరావు టి.సిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కుద్దాం గ్రామానికి బారకల అప్పన్న, మామిడివలస గ్రామానికి గుజ్జిడి నారాయణమ్మ, బాలసీమ గ్రామానికి ననవల జనార్ధనరావు, బసివలస గ్రామానికి మెండ ఢిల్లీశ్వరరావు, సుందరాపురం గ్రామానికి ముద్దాడ వెంకన్న ఏకగ్రీవంగా టి.సిలుగా ఎన్నికయ్యారు.

నరసన్నపేట : మండలంలోని శనివారం నిర్వహించే సాగునీటి సంఘాల ఎన్నికల్లో కోమర్తి సాగునీటి సంఘం పరిధిలో వి.యన్.పురం, గోకయ్యవలస, యారబాడు, కోమర్తి, దేవాది, మడపాం, పోతయ్యవలస, గోపాల పెంట గ్రామాల పరిధిలో సాగునీటి సంఘాలకు ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో సాగునీటి సంఘం అధ్యక్షునిగా మాజీ సర్పంచ్, ముద్దాడ అప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఉపాధ్యాక్షునిగా, ధర్మాన అసిరి నాయుడు ఎన్నికయ్యారు. కోమర్తి మాజీ సర్పంచ్, శిమ్మ జగన్నాధం సమక్షంలో ఎన్నిక కాబడ్డ అప్పలనాయుడుకు, అసిరినాయుడుకు, టిసిలకు పలువురు అభినందనలు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో కింజరాపు సూర్యనారాయణ, వంజల రామరాజు, దండుపాటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

రైలుఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - పొందూరు : మండలం పెనుబర్తి రైల్వేగేటు సమీపంలో శు క్రవారం రైలు ఢీకొనడంతో గుర్తు తెలియని వృద్ధురాలు మృతిచెందింది. మద్యాహ్నం సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో 60 ఏళ్ళ వృద్ధురాలు మృతిచెందిందన్నారు. వృద్ధురా లు ఎర్రచీర్ల ధరించిందని జీఆర్పై ఎస్సై మధుసూదనరావు చెప్పారు. మృతదేహానికి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.